క్లుప్తంగా

'మారెళ్లపాడు' ముందుకు సాగేనా..?

అశ్వాపురం: మండల పరిధిలోని బీజీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు అనుబంధంగా నిర్మించ తలపెట్టిన మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు ముందుకు సాగడం లేదు. శంకుస్థాపనకే పరిమితమైంది. నేడు సీతారామ ఎత్తిపోతల పథకం రెండో పంప్‌హౌస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో.. మారెళ్లపాడుపైనా దృష్టి సారించాల్సిందిగా రైతులు కోరుతున్నారు. మరోవైపు, స్థానిక రైతాంగానికి సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే అంశంపై ముఖ్యమంత్రి ఏ ప్రకటన చేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మణికంఠ

అశ్వారావుపేటరూరల్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అశ్వారావుపేటకు చెందిన తాళం మణికంఠ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బుధవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ తదితరులు నియామక పత్రం అందజేశారు.

తపాలా అధికారికి సన్మానం

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని సబ్‌పోస్టాఫీస్‌లో తపాలాధికారిగా పనిచేస్తూ బదిలీ అయిన అన్వేష్‌కు ఉద్యోగులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ తపాలాధికారిగా సైదారావు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఉద్యోగులు మటపర్తి వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణ, పురుశోత్తం, గణేష్, ఆదర్ష్ పాల్గొన్నారు.

రెయిన్ కోట్లు అందజేత

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు బుధవారం భారీ యంత్రాల నిర్వహణ సెక్షన్ ఇన్‌చార్జ్ మనోహర్ చేతుల మీదుగా రెయిన్ కోట్లను అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులు గుగులోత్ కస్నా, నాగేశ్వరరావు, ప్రసాద్, తిరుపతి, రాజు, మహర్షి, దేవేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వొద్దని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట వంట కార్మికులంతా నిరసన వ్యక్తం చేసి, సిబ్బందికి వినతి పత్రాన్ని అందించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడారు. నాగదుర్గ, సీత, చిలకమ్మ, నన్ని, విజయకుమారి, కనక, పద్మ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే..

చర్ల: చర్ల, సత్యనారాయణపురం, కొయ్యూరు ప్రభుత్వ వైద్యశాలల్లో రక్త పరీక్షలకు సంబంధించిన పరికరాలు పని చేయకపోవడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని డీవీకే భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మండల కార్యదర్శి కొండా కౌశిక్, నాయకులు పాలెం చుక్కయ్య, చెన్నం మోహన్‌రావు, పురిటి ప్రవాంత్, మొహమదా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

దుమ్ముగూడెం: అడంగల్ మీద తీసుకున్న రుణాలకి, పట్టా పుస్తకం లేనివారికి రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దుమ్ముగూడెం సహకార సంఘంలో రుణమాఫీ చెక్కుల పంపిణీకి విచ్చేసిన భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావుకు సంఘం తరపున వినతి పత్రం అందచేశారు. సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్స్ బొల్లి సూర్యచంద్రరావు,యలమంచి శ్రీనుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చంద్రయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో డాక్టర్లు పుల్లారెడ్డి, సుభాష్‌లు బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు అందజేశారు. శైలజ, సుప్రియ, నరసింహారావు, చలపతి, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

ములకలపల్లి: జ్వరాలతో అల్లాడుతున్న భగత్ సింగ్ నగర్‌లో మంగపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక వైద్యాధికారి సాయికల్యాన్ 40 మంది రోగులను పరీక్షించి, ఆరుగురిని జ్వరపీడితులుగా గుర్తించారు. మందులు అందజేశారు. పీహెచ్‌ఎన్‌కే దయామణి, హెచ్‌వీ నాగమణి, ఏఎస్‌ఎం విజయలక్ష్మి, రమాదేవి, చంచమ్మ, పావని, మీనాకుమారి, సుజాత, గ్రామస్తులు మోట రవి, గుమ్మడి దేవస్వామి పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు అభిషేకం

గుండాల: స్థానిక ముత్యాలమ్మ గుడి ఆలయ నిర్మాణ దాత పట్వారీ వెంకన్న-హరిప్రియ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అభిషేకం నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు.

తహసీల్దార్ల ముమ్మర తనిఖీలు

- కార్యకలాపాలపై ఆరా
- అవకతవకలపై సీరియస్..

మీ సేవ కేంద్రాల్లో..

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం, ములకపాడు గ్రామాల్లోని మీ సేవ కేంద్రాలను తహసీల్దార్ అశోక్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని,ధరల పట్టిక ప్రజలకు కనబడేలా ఉంచాలని, తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక ధరలు వసూల్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలో..

కరకగూడెం: మండల పరిధిలోని చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలను కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలు, భోజనం, విద్యాబోధన తదితర అంశాలపై ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం వండకపోవడం, వండిన భోజనాన్ని రుచిచూసి ఏమాత్రం రుచికరంగా లేకపోవడంతో హాస్టల్ వార్డెన్ సంపత్, హెచ్‌ఎం నాగేశ్వరరావులపై మండిపడ్డారు. డైనింగ్ హాల్ లేకపోవడం, నిర్వాహణకుల తీరుపై ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ షేక్ హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది హరీష్, శేఖర్ పాల్గొన్నారు.



కరకగూడెం: ఆశ్రమ పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగ ప్రసాద్



దుమ్ముగూడెం: ములకపాడు మీ సేవ కేంద్రంలో తనిఖీ చేస్తున్న తహసీల్దార్ అశోక్ కుమార్

రేషన్ దుకాణాలు, మిల్లుల్లో..

అశ్వాపురం: మండలంలో రేషన్‌దుకాణాలు, మండల కేంద్రంలో రైస్ మిల్లులను సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ బుధవారం తనిఖీ చేశారు. రేషన్‌దుకాణాలు, మిల్లుల నిర్వహణను పరిశీలించారు. రేషన్ దుకాణాల్లో స్టాక్, బియ్యం పంపిణీ వివరాలు తెలుసుకున్నారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాలేజీలో సమస్యలు పరిష్కరిస్తాం



రైతులకు రుణ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.

బుధవారం కాలేజీని ఆయన సందర్శించాగా.. కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, విద్యార్థులు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఆయన.. పరిష్కారానికి నిధులు సమకూర్చుతానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ,కాలేజీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ

దుమ్ముగూడెం గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో బుధవారం రైతులకు రుణాలు మంజూరు చేయగా.. ఆ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు రుణ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి, డీసీసీబీ ఏజీఎం ప్రవీణ్, సొసైటీ డైరెక్టర్లు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు, బొల్లివెంకట్రావు, కాల్వ పూర్ణయ్య, పిసోడి వెంకటేష్, పాయం చలపతి, బ్రాంచ్ మేనేజర్ త్రిమూర్తులు, సంఘ సీఈఓ హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

మణుగూరుటౌన్: పూసుగూడెంలో జరిగే సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభం కార్యక్రమం, అనంతరం వైరాలో జరిగే భారీ బహిరంగ సభకు రైతు సోదరులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం ప్రజాభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అశ్వాపురం మండలంలో 16వేల ఎకరాలకు, బూర్గంపహాడ్‌లో 17వేల ఎకరాలకు సీతారామ ద్వారా సాగునీరు అందనుందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీపై బీఆర్‌ఎస్ బురదజల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివ సైదులు, సామా శ్రీనివాసరెడ్డి, గుడిపూడి కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, గణేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

'మాన, ప్రాణాలకు రక్షణ లేదు'

భద్రాచలంఅర్బన్: బీజేపీ పాలనలో దేశంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ ఆరోపించారు. భద్రాచలంలో బుధవారం నాదెండ్ల లీలావతి, జీవనజ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సంఘం పట్టణ మహాసభలో ఆమె మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్యకు పాల్పడినా మోదీ నోరు విప్పటం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యాన మహిళల సమస్యలపై ఐక్య పోరాటాలు చేపట్టేందుకు ఐద్వా ఆధ్వర్యాన మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు రాధా సక్కుబాయి, మచ్చ రమాదేవి, ఏజే.గౌతమి, పుణ్యవతి, పూర్ణిమ, కనకశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాల అమలు కోసం ఉద్యమం

గుండాల: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లేదని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆరోపించారు. ఈ మేరకు మాస్‌లైన్ ఆధ్వర్యాన ప్రచురించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పెన్షన్లు మంజూరు, ఉద్యోగాల కల్పనపై ఇకనైనా స్పందించాలన్నారు. ఈ వాగ్దానాల సాధన కోసం 22న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంతో మాస్‌లైన్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, నాయకులు ఈసం శంకర్, కొమరం శాంతయ్య, మాచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాం



సన్మానం పొందిన ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు

కరకగూడెం: ఐదేళ్ల తమ పాలనలో ప్రజల ఆంకాక్షలు నెరవేర్చామని కరకగూడెం మాజీ ఎంపీపీ రేగా కాళికా అన్నారు. బుధవారం మండల పరిధిలోని భట్టుపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. పదవి కాలం ముగించుకున్న ఎంపీపీతోపాటు, జెడ్పీటీసీ కొమరం కాంతారావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ సోందుపాషా, ఎంపీటీసీ మునింద్రలతో పాటు బదిలీపై వెళ్లిన జీపీ కార్యదర్శులు తరుణ్,శ్రీకాంత్, మధులకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్, సిబ్బంది వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

టెండర్ కొనసాగించాలి

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ మడ్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికుల టెండర్ కొనసాగింపునకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డీ.నాసర్‌పాషా, నాయకులు ఏ.మంగిలాల్, మడ్‌క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ఎం.రవి, వి.నరేష్, కాంతారావు, వరప్రసాద్, ప్రవీణ్ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

జెండా పండుగ సందడి





ఓ దుకాణంలో విక్రయానికి ఉంచిన జాతీయ జెండాలు, బ్యాడ్జీలు

భద్రాచలంఅర్బన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పట్టణం సిద్ధమైంది. ఈ మేరకు జెండా పండుగకు కావాల్సిన వస్తువులతో స్థానిక దుకాణాలు, ప్రత్యేక విక్రయ కేంద్రాలు కళకళలాడుతున్నాయి. త్రివర్ణ పతాకాలతోపాటు స్టిక్కర్లు, బాడ్జిలు, రిస్ట్ బ్యాండ్లు, బైకులకు పెట్టే జెండాలు, డెకరేషన్ కోసం దండలు ఇలా సుమారు 21 రకాల వస్తువులను దుకాణాల్లో విక్రయిస్తున్నారు. వినియోగదారుల కొనుగోళ్లతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. పట్టణంలోని యూబి రోడ్డు, మస్జీద్ సెంటర్, చర్ల రోడ్డు, ఐటీడీఏ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఈ విక్రయ కేంద్రాలు కనిపిస్తున్నాయి.

పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు

అశ్వారావుపేటరూరల్: వరి పంటను ధ్వంసం చేసిన ముగ్గురిపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఏఎస్సై యాఖుబ్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జమ్మిగూడేనికి చెందిన మారుతి విశ్వనాథంకు చెందిన వరి పంటను దమ్మపేట మండలం మొద్దులగూడేనికి చెందిన బలుసు రామకృష్ణ, దొడ్డా శ్రీరామ్మూర్తి, దొడ్డా సింధులు కలిసి కొద్ది రోజుల క్రితం దున్నించి ధ్వంసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

రుణమాఫీ నగదు పంపిణీ

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని గానుగపాడు సొసైటీ కార్యాలయంలో రుణమాఫీ అయిన 336 మంది రైతులకు రూ.1.30 కోట్ల కొత్త రుణాల నగదును బుధవారం సొసైటీ చైర్మన్ చెవులు చందర్‌రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ భూపతి ధనలక్ష్మి, సొసైటీ సీఈఓ లంకా నర్సింహారావు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

చంద్రుగొండ: 2023-24 ఏడాదికి మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఉపాధి పథకం ద్వారా నాటించిన మొక్కలు 40 శాతం చనిపోయాయని ఆడిట్‌లో వెల్లడైంది. ఎంపీడీఓ బయ్యారపు అశోక్, ఎంపీఓ ఖాన్, పంచాయితీ కార్యదర్శి రాజేందర్, మాజీ జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'సీతారామ'తో సాగు నీరివ్వాలి

బూర్గంపాడు: సీతారామ ప్రాజెక్టుతో జిల్లా రైతులకు సాగునీరివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతం నుంచి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తూ.. భద్రాద్రి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు,పాండవుల రామనాథం, బయ్యా రాము, పాపినేని సరోజని, ఎస్కే అబీదా, గుంటక కృష్ణ,కందుకూరి నాగేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

గుండాల: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం గుండాలలో హిందూ ఐక్యవేదిక ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేశారు. తొలత ఆంజనేయస్వామి ఆలయం నుంచి ముత్యాలమ్మ గుడి వరకు విద్యార్థులతో కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు.

మణుగూరురూరల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను చేయడాన్ని ఖండిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయం నుంచి ప్రదర్శన ర్యాలీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. జంపన సీతారామరాజు, పున్నం బిక్షపతి, వల్లభనేని నాగేశ్వరరావు, లింగంపల్లి రమేష్, బ్రహ్మతేజ, శేషగిరిశర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించాలి

చర్ల: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాలలో సిబ్బంది సంఖ్యను పెంచి గ్రామాల్లో నిత్యం వైద్య శిబిరాలను నిర్వహించాలని ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బుధవారం చర్ల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్, పీవైఎల్ మండల నాయకులు కారం సురేష్, పీడీఎస్‌యూ మండల నాయకులు ఇర్పా రాజేష్, శ్యాంసుందర్, కృష్ణ తదితరులు ఉన్నారు.

వేతనాలు చెల్లించే వరకు సమ్మె

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఏరియా ఆస్పత్రి కార్మికుల వేతనాలను చెల్లించేంత వరకు సమ్మె విరమించేది లేదని, కార్మికులు చేస్తున్న పోరాటానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల రెండో రోజు సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబి.నర్సారెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీఐటీయూ పట్టణ నాయకుడు బి.శరత్ బాబు, వైవీ రామారావు, పి.సంతోష్, నాగరాజు, లక్ష్మణ్, కార్మిక సంఘం నాయకులు రమాదేవి, రమణమ్మ, గీత, నిర్మల, కుమారి పాల్గొన్నారు.

పాస్టర్లకు ఆర్థిక సాయం

బూర్గంపాడు: గోదావరి వరదముంపు ప్రాంతాలైన బూర్గంపాడు, కుక్కునూరు, వేలేరుపాడు, వీఆర్‌పురం, కూనవరం మండలాలకు చెందిన 50మంది పాస్టర్లకు సికింద్రాబాద్‌కు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ.2.05 లక్షల విలువైన నిత్యావసరాలను అందించారు. బుధవారం సారపాకలోని సీయోను ప్రేయర్‌హౌస్ చర్చిలో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాస్టర్ మోజెస్ ములక వీటిని అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు టీఎస్ జాషువా, డి.పెద్దారావు, టి.మహిమ కుమార్, ఇమ్మానుయేలు, ఎం.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని అన్ని కాలనీలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఈఓ శ్రీనివాసరావుకు ఫోన్‌లో సూచించారు. పట్టణంలోని అశోక్‌నగర్ కొత్తకాలనీలో పారిశుద్ధ్య పనులు మందగించినట్లు బుధవారం స్థానికులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించగా.. ఆయన పై విధంగా స్పందించారు. నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'పత్తాలేని ప్రత్యేక అధికారులు'

బూర్గంపాడు: గ్రామపంచాయతీల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ డివిజన్ నాయకుడు పున్నంచంద్ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆరోపించారు. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే రాద్ధాంతం

మణుగూరుటౌన్: గోదావరి జలాలను వినియోగంలోకి తెచ్చి రైతులకు సాగునీరు అందించాలని గత పాలకుల దృష్టికి తీసుకెళ్లింది సీపీఐనే అని పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. మణుగూరులోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ నాయకుడు బి.అయోధ్యతో కలిసి మాట్లాడారు. ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలను మళ్లించడం తప్ప మరో మార్గం లేదని సీపీఐ మొదటి నుంచి చెబుతోందన్నారు. ఈ విషయమై బీఆర్‌ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేయొద్దని సూచించారు. సోందె కుటుంబరావు, మున్నా లక్ష్మీకుమారి, వెంకన్న, సుధాకర్, ప్రసాద్, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఆలయాల వార్షికోత్సవం

చంద్రుగొండ: మండలకేంద్రంలో శ్రీమహాలక్ష్మి, సాయిబాబ, మైసమ్మదేవత ఆలయాల ద్వితీయ వార్షికోత్సవాన్ని బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాలక్ష్మి దేవతకు 108 కలషాలతో అభిషేకాలు చేశారు. మహిళలు దేవతలకు బోనాలు సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు. హనుమత్ ఉపాసకులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు.